జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం | 17 | జూలై | 2025 | పేజీలు: 10

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

2



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

సంక్షేమ పథకాల కోసం నయాపైసా లంచం ఎవ్వరికి ఇవ్వొద్దు

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి : బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలో పుష్పలి అలవేలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన వన మహొత్సవ కార్యక్రమం భాగంగా జడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్స్ ఉన్నాయని, రాజకీయం చేయాలని ఎక్మాయి గ్రామానికి రాలేదు. సంక్షేమ పథకాల కోసం నాయా పైసా లంచం ఎవరికి ఇవ్వద్దని అన్నారు. నేను ఎమ్మెల్యే ఎలక్షన్స్ ప్రచారంలో చెప్పిన ..మిగతా 2లో



## పచ్చని తెలంగాణ లక్ష్యంగా వనమహోత్సవం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మియా వాకి కాన్సెప్ట్ ప్లాంటేషన్ ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే



చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి): పచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల పురపాలక సంఘం వందరోజుల కార్యక్రమంలో భాగంగా మోడల్ కాలనీ ఒక ఎకరం స్థలంలో మియా వాకి కాన్సెప్ట్ ప్లాంటేషన్ ఏర్పాటులో భాగంగా 3200 మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ..మిగతా 2లో

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి డివిషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, జూలై 16 (ప్రజా జ్యోతి): నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్లో 71 కోట్ల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్లు, రైల్వే బ్రిడ్జి పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించి పలు సూచనలు ..మిగతా 2లో

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్డు, రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మైలార్దేవుపల్లి నుండి శాస్త్రి పురం, వట్టపల్లి వెళ్లే ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ అభివృద్ధి పనులు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సులువైన వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులలో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస్, డిఈ కార్తీక్, రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్,ఈఈ నరేందర్ గౌడ్, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని తెలంగాణ లక్ష్యంగా వనమహోత్సవం



**మొదటి పేజీ తరువాయి...**


ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆలూరు గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమాస కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తద్వారా పర్యావరణాన్ని సంరక్షించిన వాళ్ళము అవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలో వన మహోత్సవంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రాణవాయువు ఇచ్చే చెట్లను నాటి ఆరోగ్యవంతమైన ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, పిసిసి ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, పచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మండలం మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, నర్సింలు, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, నరేందర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, మున్సిపల్ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, జూలై 16 (ప్రజాజ్యోతి) :** పరిగి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో బుధవారం ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా మహిళ సంఘాలకు ఒక కోటి 19 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం లో మహిళలు శక్తివంతులు అయి ఉండాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రకాల పథకాలను మహిళల పేరిట ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి వడ్డీ లేని రుణాలను ఇస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలను మహారాణులను చేస్తున్నామని తెలిపారు.

మహిళ సమఖ్య ద్వారా ఆర్టిసి లో బస్సులను మహిళలకు, మహిళల పేరిట పెట్రోల్ బ్యాంకు లను ఇస్తున్నామని తెలిపారు.

అదేవిధంగా మహిళలకు కుటుంబం పట్ల ఉన్న శ్రద్ధ గొప్పది వారు భవిష్యత్తును తీర్చి దిద్దే స్తోమత గల వారు కాబటి మహిళలు ఆరోగ్యంగా ఉండాలని, పౌష్టిక ఆహారాన్ని ఇందిరమ్మ క్యాంటీన్లో అమ్మడమే కాకుండా ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. మహిళ ప్రోత్సాహంతోనే భవిష్యతు ఉంటుందని తెలిపారు. మహిళ సమాఖ్య ద్వారా ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నామని అన్నారు.

హైదరాబాద్ లో ఐటీ సెక్టార్ లో మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేశారని, ప్రతి మండలంలో మహిళ సమాఖ్య ద్వారా వడ్డీ డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మొత్తం 11 కోట్ల 11 లక్షలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వం చేస్తునటువంటి మహిళలు ప్రభుత్వం చేస్తునటువంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి కులం వారికి కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన పదేండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గానికి 5143 రేషన్ కార్డులు వచ్చినాయని, పరిగి మండల రేషన్ కార్డులు ప్రొసీడింగ్స్ 984 అందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు

ప్రతి పేదవాడికి రేషన్ లో సన్నబియం ఇస్తున్నామని, 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం..మరో 3500 ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికీ ప్రతి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు త్వరలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వబోతున్నామని అన్నారు. మహిళ ల పేరిట ఇందిరమ్మ ఇళ్లు ఇస్తూ వారిని దృఢంగా నిలబడేటట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృధి జరుగుతుందని తెలిపారు.

రోడ్లను అభివృధి చేయాలనే లక్ష్యం తో నియోజకవర్గం లో ప్రధాన రోడ్లను అభివృధి చేస్తున్నామని, అంతర్గత రోడ్లను కూడా అభివృధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పరిగి- 52 పూడూరు- 25 చెక్కులు దోమ - 65 మండలాల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్, మహమ్మదాబాద్ అధ్యక్షుడు కేఎం నారాయణ, గండీడ్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, ఎర్రగడ్డ పల్లి గోపాల్, చిన్న నర్సింలు, దండు అశోక్, అనెం ఆంజనేయులు, తౌరియా నాయక్, సర్వర్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ కి ఓటేయండి అభివృద్ధి మీ ఇంటికి వస్తుందని అన్న చెప్పిన మాట ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చాను అన్నారు.

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తాం అని అన్నారు. ఎక్మాయి గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు

మన ప్రజాప్రభుత్వంలో మొదటి దశలో 44 ఇళ్లు ఇచ్చాం త్వరలో మళ్ళీ కొన్ని ఇళ్లు మంజూరు చేస్తాం.గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, మన ప్రభుత్వంలో ఎక్మాయి లో 112 రేషన్ కార్డులు వచ్చాయి రానివారు దరఖాస్తు చేసుకోండి.పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.రైతు భరోసా పథకం ద్వారా 6 కోట్లు మన గ్రామాకే వచ్చాయి సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాంగ్రామంలో రైతాంగానికి పానాది రోడ్లు వేస్తాం.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మొరం ఉచితంగా అందించాలని అధికారులను ఆదేశించారు.మున్నూరు కాపు సంఘ సభ్యుల విన్నపం మేరకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నామని అన్నారు.

డీఎంతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాను బషీరాబాద్ లో ప్రజారోగ్యం కోసం 30



పడకల ఆస్పత్రిని తీసుకువచ్చాం 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటున్నారు.విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసి, తరగతులు ప్రారంభించాం.దాదాపు 200 కోట్లతో లక్ష్మీనారాయణ పూర్ - మైల్వార్ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

గత పాలకులు మాటలే తప్ప, పనులు ఏనాడు చేయలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ సాహిద బేగం, హౌసింగ్ అధికారులు,శంకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాశప్ప, డైరెక్టర్ మోహన్ శ్యామ్, పాండు, షేర్ ఖాన్ ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు , సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# గద్వాల విజయలక్ష్మి నగర మేయర్ పదవికి అనర్హురాలు

**ఎం ఆర్ పి ఎస్ జెండా దిమ్మెను కూల్చడం కుల దురహంకారం.**

**ఎం ఆర్ పి ఎస్ నాయకులు శ్రీ కిషన్.**

**తిరుమలగిరి జులై 16 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ నగరంలోని బంజార హిల్స్ ఎన్ బి టి నగర్ లో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎం ఆర్ పి ఎస్ జెండా దిమ్మెను కూల్చిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని ఎం ఎస్ పి,ఎన్ ఆర్ పి ఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి శ్రీ కిషన్ మాదిగ డిమాండ్ చేసారు.బుధవారం బోయినపల్లి మార్కెట్ యార్డ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం ఎస్ పి,ఎం ఆర్ పి ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అగ్రకుల దురహంకార ధోరణితో మాదిగ సామాజిక వర్గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నగర మేయర్ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే ఆమేపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని,ఆమే వెంటనే మాదిగ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేనియెడల ఆమే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.కూల్చిన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మను తిరిగి అదేచోట పునర్నిర్మించాలని డిమాండ్ చేసారు.అంతేకాకుండా అధికార బలంతో అన్యాయంగా ఎం ఆర్ పి ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఉపసహరించుకోవాలని అన్నారు.మాదిగ జాతి ఓట్లతో జడ్పిటిసి,ఎంపిటిసి,ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి అయ్యానని ప్రగల్బాలు పలికే ముఖ్యమంత్రి మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మేయర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు.అన్ని



వర్గాలకు ఉద్యమాల ద్వారా సంక్షేమ ఫలాలు అందించిన 30ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఎం ఆర్ పి ఎస్ జెండా దిమ్మను కూల్చేసి,తమ నేతలపై అధికార బలంతో అక్రమ కేసులు పెట్టించిన నగర మేయర్ నిర్లక్ష్య వైఖరి పట్ల తక్షణమే స్పందించి ఆమెను మేయర్ పదవి నుండి భర్తరఫ్ చేసి మాదిగలని అవమానించడమే కాకుండా అన్యాయంగా అక్రమ కేసులు పెట్టించిన ఆమేపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కుల దురాహంకారం కలిగిన వ్యక్తి,అధికార బలాన్ని ఉపయోగించి అన్యాయంగా పోలీసులను ఉపయోగించుకొని కేసులు పెట్టించి తమకు అనుకూలంగా మార్చుకొని వివక్ష చూపే వ్యక్తి నగర మేయర్ గా అనర్హురాలని,అధికారంతోపాటు పోలీసులు వ్యవస్థను కూడా అవమానించిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్,మక్కల అశోక్,నరసింహ,మంద మధుకర్, విష్ణు,వెంకట్,ప్రవీణ్,గిరిబాబు,రమేష్,శ్రీనివాస్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న పేదవారికి ప్రభుత్వం అండగా ఉండాలని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. కేశవులు, నూర్ జాన్ బేగం, అంజయ్య, భాస్కరాచార్యులు, కడారి బిక్షపతి కుటుంబాలకు మంజూరు అయిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, బద్దం రాము గౌడ్, జెల్ల రమేశ్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

**బిజెపి119డివిజన్ నాయకులు ఏనుగు తిరుపతి.**

**తిరుమలగిరి జూలై 16 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి119వ డివిజన్ పరిధిలో ఉన్న అంజయ్యనగర్ లో బస్తీ దవాఖానను డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి బుధవారం సందర్శించారు.

ఈ సందర్బంగా అంజయ్య నగర్ లో ఉన్న వీధి లైట్ లు,డ్రైనేజీ తదితర సమస్యలను గుర్తించి సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చి బస్తీలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.బస్తీ దవాఖాన కాలనీలో ఉన్న అమ్మవారి దేవాలయంలో ఉన్నందున బస్తీ దవాఖానను సైతం తరలించాలని బస్తీ వాసులు కోరడంతో బస్తీ దవాఖాన ఏర్పాటు విషయమై స్థల పరిశీలన చేసారు.బస్తీలోని ప్రతి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడానికి మల్కాజ్ గిరి ఎంపి ఈటెల



రాజేందర్,అదేవిధంగా స్థానిక జిహెచ్ఎంసి,వైద్యశాఖల అధికారులతో కృషి చేస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాజపా డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్,రాజముత్తుల,అమర్,సాయి, నర్సింగ్ రావు,మక్కల అశోక్,సాంబ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోండి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 16 (ప్రజా జ్యోతి)** ధనార్జనే ధ్యేయంగా విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చి సంబంధిత విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో ముక్కు పిండి వసూలు చేస్తూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్ బుధవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్యను కలసి విజ్ఞప్తి చేశారు. ఆ కళాశాలపై తక్షణమే విద్య శాఖపరమైన చర్యలు తీసుకునేలా డిఐఈఓ కు ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు మంగ్య నాయక్ పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఆకాశ్ లేఔట్ లో రోడ్డు ప్రారంభం

**కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని ఆకాశ్ లేఔట్ పరిధిలో సీసీ రోడ్ లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి




గోపాల్ పద్మ రావు, అధ్యక్షులు బ్రహ్మ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, రామకృష్ణ, సత్య, అచిత్రరామ రావు చెనపు రెడ్డి, సురేష్, హరి వర్ధన్ రావు, శ్రీనువాస్, శివగణేష్, సురేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఐటీసీ మంగళ్‌దీప్ ఆధ్వర్యంలో సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం

హైదరాబాద్, జూలై 16 (ప్రజా జ్యోతి) : భారత దేశంలోని ప్రముఖ అగర్ బత్తి బ్రాండ్ అయిన ఐటీసీ మంగళ్‌దీప్, తన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం కింద ప్రత్యేక సువాసన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 30 మంది దృష్టి లోపం ఉన్న వ్యక్తులను హైదరాబాద్‌లో సత్కరించిందని ఐటీసీ అగర్బత్తి, మ్యాచెస్ విభాగం, డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సిక్స్త్ సెన్స్ ప్యానెల్ సభ్యుల సంఖ్యను 180 మందికి విస్తరించడానికి కూడా దారితీసిందన్నారు. ప్రస్తుతం వీరిలో ప్రముఖ విద్యా, వృత్తి పరమైన నేపథ్యాల నుండి పాల్గొంటున్నారని తెలిపారు. 2021లో ప్రారంభించబడిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్‌ను సువాసన అభివృద్ధి ప్రక్రియలో దృష్టి లోపం ఉన్న వ్యక్తులను భాగస్వామ్యం చేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా రూపొందించినట్టు తెలిపారు. హొచెన్నై, కోల్‌కతా ముంబై, ఢిల్లీ, హైదరాబాద్‌లలో 180 మందికి పైగా సభ్యులకు శిక్షణ ఇవ్వబడిందన్నారు. విస్తరించిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ ఈ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని, జూన్‌లో రెండు శిక్షణా కార్యక్రమాల ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం సువాసన మూల్యాంకన నైపుణ్యాలను పదును పెట్టడం, ఘ్రాణ ఉచ్ఛారణను మరింత మెరుగు పరచటంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో చాలామంది ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నారని, ఉన్నత విద్యలో నిమగ్నమై ఉన్నారు లేదా సామాజిక రంగ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారని అన్నారు. సిక్స్త్ సెన్స్ ప్యానెల్ 4ఏళ్ల క్రితం ప్రారంభమైందన్నారు. ఇప్పుడు మంగళ్‌దీప్ వద్ద ఎంపిక చేసిన సువాసన సమర్పణలను తాము ఎలా అభివృద్ధి చేస్తామన్నారు. మెరుగు పరుస్తామనే దానిలో అంతర్భాగంగా రూపాంతరం చెందిందన్నారు. సహజంగా అధికమైన ఘ్రాణ ఇంద్రియ జ్ఞానం ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేయటం వల్ల సాంప్రదాయ పరీక్షా పద్ధతులకు మించి విలువైన దృక్పథాలు మాకు లభిస్తున్నాయని,

రాబోయే రోజుల్లో దృష్టి లోపం ఉన్న సమాజంతో మరింత అర్థవంతమైన, ఆకర్షణీయమైన భాగస్వామ్యాన్ని చేసుకోవాలని మంగళ్‌దీప్ వద్ద తాము ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు.



## బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ వర్తింపజేయాలి



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 16(ప్రజా జ్యోతి) ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేస్తున్నట్లుగా బీసీ విద్యార్థులకు సైతం వర్తింపజేయాలని బీసీ విద్యార్థి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్,ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఇంజనీరింగ్ కళాశాలలో బి కేటగిరి సీట్లను అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల మాదిరిగా బీసీ విద్యార్థులకు సైతం పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయాలని,బీసీ విద్యార్థులకు కౌన్సిలింగ్ లో పదివేల ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలని, బి కేటగిరి సీట్లను కూడా ప్రభుత్వమే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.

## పలు సమస్యల అభివృద్ధి కొరకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసిన రాజీవ్ గృహ కల్ప మహిళలు



కుత్బుల్లాపూర్ జులై 16(ప్రజా జ్యోతి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోని పలు సమస్యల 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కాలనీ వాసులు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేసారు. హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, కాలనీలోని అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరించాలని తెలిపారు . అనంతరం కమిటీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సంతోషి, పద్మ కుమారి, నాగమణి, జ్యోతి, ఎల్. సుజాత, భారతమ్మ, ఉమా, భాగ్యమ్మ , సుజాత, ఉమర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హోమ్స్‌లో అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలి

### బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్



మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి)గ్రీన్ హోమ్స్ లో అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట్ నగరపాలక సంస్థ నాదర్ గుల్ గ్రీన్ హోమ్స్ కాలనీలో ఎక్స్టెన్షన్ అవుతున్న అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.నాదర్ గుల్ లోని సర్వే నంబర్లు 817, 830-847, 849, 851, 854, 855, 856ల లో అక్రమ వెంచర్ ఏర్పాటు అవుతుంది. గతంలో గ్రీన్ హోమ్స్ పేరు మీద కొంత స్థలంలో వెంచర్ చేశారు. దానికి ఆనుకునే మరింత వ్యవసాయ పొలాన్ని కొనుగోలు చేసిన వెంచర్ యాజమని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్ ఎక్స్టెన్షన్ చేసాడు. ఆ తరువాత, మళ్ళీ దానిని పొడిగిస్తూ ఇప్పుడు సుమారు 250 ప్లాట్స్ గా మార్చారు. ఇప్పటికే అందులో కొన్ని ప్లాట్స్ ఇళ్లుగా మారాయి. అంతే కాకుండా మళ్ళీ ఈ ప్లాట్స్ కు ఆనుకునే వరద నీటి కాలవను పూడ్చి చదును చేస్తున్నారు. దీని వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. అక్రమ వెంచర్ చేస్తున్న , వరద నీటి కాలువ ఆనవాలు లేకుండా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని వరద నీటికాలువను పరిరక్షించాలని కోరారు



## పేద విద్యార్థుల కోసం నా సొంత ఖర్చులతో శిక్షణా కార్యక్రమం

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, జులై 15,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పేద విద్యార్థుల భవిష్యత్తును మారుస్తున్న అభిప్రాయంతో స్ఫూర్తిదాయకమైన శిక్షణా యజ్ఞాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం తన సొంత ఖర్చులతో "లీడ్ ఇండియా" శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా రెండు నుంచి మూడు లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా తన ప్రణాళిక ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని ఆయన రాష్ట్ర మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కి తెలియజేశారు. ఇప్పటి వరకు వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణ కల్పించి, వారి జీవితాల్లో నూతన అధ్యాయాలు ప్రారంభించడంలో తన పాత్ర ఎంతో కీలకమైందని కేఎల్ఆర్ పేర్కొన్నారు.

కేఎల్ఆర్ సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అభినందనలు తెలియజేశారు. విద్యారంగంలో ఇటువంటి ప్రజోపయోగ కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.పేద విద్యార్థులకు గుణాత్మక శిక్షణ అందించాలన్న కేఎల్ఆర్ సంకల్పం, రాష్ట్ర యువతకు ఆశావహ భవిష్యత్తు కోసం వెలుగు కాంతిగా నిలుస్తుందని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సివరేజ్ ప్లాంట్ పెడితే సహించేది లేదు

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి**

రాజేంద్రనగర్, జూలై 16 (ప్రజా జ్యోతి)

జనావాసాల మధ్య సివరేజ్ ప్లాంట్ పెడితే సహించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని గంధం గూడలో ఉన్న విగ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, కేకే నగర్ కాలనీ, దత్తాత్రేయ కాలనీల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిలో అధికారుల శివరాజ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని చూస్తున్నారని స్థానికులు బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డికి చెప్పడంతో గురువారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు జీవించాలంటే ఇబ్బందికరంగా మారిందరడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా పేరుతో మధ్యతరగతి పేద ప్రజలను డబ్బులు పెట్టి ప్లాటు కొనుక్కుని ఇల్లు కట్టుకుంటే కూడా అక్కడ



హైడ్రా పేరుతో వెళ్లి నానా హంగామా చేసిన ఘటనలు మనం ఎన్నో చూశామన్నారు. అనంతరం మూసి ప్రక్షాళన పేరుతో మరోమారు కోట్ల రూపాయలు వెచ్చించి లీగల్ గా ప్లాటు కొనుక్కుని ఇండ్లు నిర్మాణం చేసుకున్న మూసి ప్రక్షాళన పేరుతో ఇది రివర్ పేటలో ఉంది అని కూల్చివేస్తామని మార్కింగ్ చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి భయభ్రాంతులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అధికారులు మరో మారు కాలనీల మధ్య ఉన్న ప్రభుత్వ భూమిలో శివరేజ్ ప్లాంట్ వేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దాదాపు పది కాలనీల మధ్యలో ఇలాంటి మురుగునీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కాలుష్యం శబ్ద కాలుష్యం కలిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు.



గతంలో ఈ ప్రభుత్వ భూమిలో నుండి ఒక ఎకర భూమిని చిల్డ్రన్స్ పార్క్ కేటాయించాలని కలెక్టర్ కు, తహసీల్దారుకు అనేకమార్లు స్థానికులు కాలనీవాసులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోగా ఇప్పుడు శివరేజ్ ప్లాంట్ వేస్తామంటే అది ఎంతవరకు సమంజసం అన్నారు. శివరేజ్ ప్లాంట్ కు తాము వ్యతిరేకం కాదని కానీ జన వాసాల మధ్య శివరేజ్ ప్లాంట్ వేయడం మానుకొని ప్రజలకు ఉపయోగపడని జనావాసాలకు దూరంగా ఉన్న ప్రాంతంలో శివరేజ్ ప్లాంట్ వేయాలన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు మరోసారి ఈ ప్రాంతాన్ని పరిశీలించి శివరేజ్ ప్లాంటును నెలకొల్పడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైట్ ఏఐ171 క్రాష్ కాదు - విశ్వం నుండి వచ్చిన సంకేతం,

**సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా చాప్టర్ అధ్యక్షుడు సందీప్ చౌదరి**




జూబ్లీహిల్స్,జులై16(ప్రజాజ్యోతి) : సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా చాప్టర్ అధ్యక్షుడు సందీప్ చౌదరి గ్లోబల్ విజన్ అన్వీలింగ్ కార్యక్రమంలో ఇటీవలి ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఏఐ171 క్రాష్ను మూడు నిమిషాల్లోపు వేదికపై ప్రత్యక్షంగా డీకోడ్ చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించారని అంటున్నారు. వారి మాటలలో విమాన సంఖ్య, తేదీ మరియు ప్రమాదం జరిగిన సమయాన్ని, యాదృచ్ఛికంగా కనిపించే అంశాలతో అనుసంధానించే అతని విశ్లేషణ ప్రపంచవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించింది మరియు శాస్త్రవేత్తలు, ఆధ్యాత్మికవేత్తలు మరియు సాధారణ ప్రజలలో తీవ్ర చర్చకు దారితీసింది. ఇది గందరగోళం కాదు, ఇది కోడ్ అని చౌదరి అన్నారు. విశ్వం సంఖ్యలతో, ఫ్రీక్వెన్సీ, కంపనం మరియు శక్తితో మాట్లాడుతుందన్నారు. ఏఐ171 విషాదం కేవలం విమాన వైఫల్యం కాదు, విశ్వ అమరిక యొక్క క్షణం. మరియు నేను సంఖ్యలను చూసిన వెంటనే దానిని డీకోడ్ చేసానన్నారు. సంఖ్యలు సమలేఖనం చేయబడినప్పుడు, అది యాదృచ్ఛికం కాదు, కానీ కమ్యూనికేషన్. ఇది కేవలం ఒక సాధారణ విమాన ప్రమాదం కాదు, కానీ విశ్వం నుండి వచ్చిన సంకేతం, గెలాక్సీల నుండి మన గ్రహానికి ఒక దైవిక సందేశం. ఇది ప్రతి మానవుడిని ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రతిబింబించాలని, డీకోడ్ చేయాలని మరియు పరిణామం చెందాలని పిలుపునిస్తుందన్నారు. లైవ్ డీకోడింగ్ ప్రపంచవ్యాప్తంగా ఒక దృగ్విషయంగా మారింది, ప్రింట్, ఆన్‌లైన్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రపంచవ్యాప్తంగా ముఖ్యాంశాలను సృష్టిస్తోందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



తిరుమలగిరి జూలై 16 (ప్రజా జ్యోతి)

బోయినపల్లి డివిజన్ పరిధి లోని 11కెవి ఫీడర్లలో చెట్లకొమ్మల కత్తిరింపు,ఫీడర్ల నిర్వహణ పని,11కెవి ఫీడర్లు,డిటిఆర్ లు,ఎబి స్విచ్ అండ్ లైన్,ఎబి స్విచ్ మరమ్మతులు,మిడిల్ ఫేజ్ రైజర్ ఎరెక్షన్ సిబిడి,ఎల్ సి లకై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురు వారం నిర్దేశించిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయినపల్లి ఎడిఈ జి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30నుండి1గంటల వరకు తిరుమలగిరి పరిధి సత్యసాయి ఎంక్లేవ్ లోని,సత్య సాయి ఎంక్లేవ్, టీచర్స్ కాలనీ,ఇంద్ర నగర్,ఎల్ బి కాలనీ, అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుండి 5. 30గంటల వరకు బోయిన్‌పల్లి పరిధిలోని ఫ్లాస్టీలైన్,మెయిన్ రోడ్,ఆర్ఆర్ నగర్ రోడ్1, రోడ్10,చెక్ పోస్ట్ ప్రస్తుత కార్యాలయం,హెూండా షోరూం,శ్రీసాయి కాలనీ,శారద ఆగ్రో,అరోమోర్ భవన్,ఎంబిఎన్ ఎస్టేట్ ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వ్యాపా రస్తులు,స్థానిక ప్రజలు సహకరించాలని డిఈ కోరారు.

# అంతరిక్ష రంగంలో తిరుగులేని శక్తిగా భారత్

**ఇస్రో శాస్త్రవేత టీ.ఎస్ ప్రసాద్**

**శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్ లో 'స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శన**

శామీర్ పేట్, జూలై 16,(ప్రజాజ్యోతి)

దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, విద్యార్థులకు అంతరిక్ష పరిశోధన గురించి అవగాహన కల్పించడంలో 'స్పేస్ ఆన్ వీల్స్' ప్రదర్శన ప్రత్యేక చొరవ చూపెడుతుందని ఇస్రో శాస్త్రవేత్త టీ.ఎస్.ప్రసాద్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని శ్రీ విజ్ఞాన భారతి హైస్కూల్ లో గోనె హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ వారి 'స్పేస్ ఆన్ వీల్స్' ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రం సాంకేతికతపై ఆసక్తిని పెంచడానికి స్పేస్ ఆన్ వీల్ ఒక గొప్ప వేదిక అని అన్నారు.

ఇస్రో యొక్క విజయాలను ప్రదర్శించడం ద్వారా, దేశం యొక్క ప్రతిష్టను పెంచడంలో సహాయపడుతుందని తెలిపారు. ఇస్రో సాధించిన విజయాలు, ఉపగ్రహాలు, రాకెట్ల నమూనాలు,




ఇతర అంతరిక్ష సంబంధిత సమాచారం ప్రదర్శించబడుతుందని వారు తెలిపారు. భవిష్యత్ శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను ప్రోత్సహించడమే ఎన్ఆర్ఎస్‌సి వారి మొబైల్ ప్రదర్శన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త టీ.ఎస్.ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గోనె హన్మంత్ రెడ్డి, శ్రీ విజ్ఞాన భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపాల్ సంగీత రెడ్డి, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ తల్లికి బోనం ఎత్తిన మహిళలు



చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 16 :వికారాబాద్ జిల్లా చౌదపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు బోనాలు అలంకరించుకొని కోడిపుంజులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి సకాలంలో వర్షాలు కురిసి రైతులందరికీ పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎలాంటి మహమ్మారి రాకుండా ఊరి ప్రజలందరినీ కాపాడాలని పోచమ్మ తల్లికి బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమ్మ పేరుతో మొక్కలు నాటి కాపాడుకోవాలి

## చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి

## పోచమ్మ గుడి చుట్టు సిసి రోడ్డు వేయించిన పెంజర్ల అనంతరెడ్డి నరసింహారెడ్డి





**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు పెంపకమే పరిష్కారమని చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పోచమ్మ గుడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం బుధవారం చేవెళ్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పెంజర్ల అనంత్ రెడ్డి, నరసింహారెడ్డి సొంత ఖర్చులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి పోచమ్మ గుడి ఆవరణలో తల్లికి వందనం పేరుతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తు తరాల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు తల్లి పేరుతో మొక్కలు నాటిపర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. దేశ ప్రధాని మోడీ పిలుపులో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. పోచమ్మ గుడి చుట్టూ సీసీ రోడ్డు ఏర్పాటుకు కృషిచేసిన దాతలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గూడెపు పాండురంగారెడ్డి, జయసింహారెడ్డి,నత్తి కృష్ణారెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, మంగలి రాజు, వెంకట్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం



**హైదరాబాద్జులై 16 (ప్రజా జ్యోతి)** పిట్లం ప్రభుత్వ బాలికల పాఠశాలను హైదరాబాద్ కు చెందిన సేవ్ ద గర్ల్ చైల్డ్ బృందం సందర్శించింది. చంచల్ గూడ జైలు సూపరింటెంట్ శివకుమార్ నిర్వహణలో ఈ సంస్థ పనిచేస్తోంది. బాలికల పాఠశాలను సంస్థ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని పాఠశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. పాఠశాలకు పెయింట్ వెయ్యడంతో పాటు, పిల్లలకు సంబంధించిన పలు వస్తువులను అందించబోతున్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ సేవ్ ద గర్ల్ చైల్డ్ నుంచి డా. స్రవంతి, శరణ్య, గీతానంద్, స్వప్న రాగి, రమేశ్ బాబు, జి. హరి ప్రకాశ్, ప్రదీప్ రెడ్డి, నాగేంద్ర, వంశీకృష్ణ, రాజేంద్ర పల్నాటి పాఠశాలను సందర్శించారు. ఈ బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారావు, ఎంఈఓ దేవ్ సింగ్ ఉపాధ్యాయులు హనుమా గౌడ్, రాజు, జరీనా, సరిత, స్వరూప, సంధ్యారాణి, సుఖద, లలిత, సారిక, అనిత,స్నేహ, ప్రియాంక రెడ్డి స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు, పిల్లలతో సమావేశం నిర్వహించారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

## గురుకులాలలో తరచూ ఫుడ్ పాయిజన్

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ముఖ్యమంత్రి

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జులై 16(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని సరైన భోజనాలు లేక విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ, సిరిపురం హాస్టల్ లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ అనేది అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆశించారు. ఫుడ్ పాయిజన్ జరిగిన తర్వాత విద్యార్థులకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో ప్రాణాల మీదకు వస్తోందని చెప్పారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ..? ఇప్పుడు ఎవరిని పంపాలి జైలుకు.. అని ప్రశ్నించారు. ఫుడ్ పాయిజన్ అయిన వసతి గృహాల్లో అందరు విద్యార్థులకు ముందస్తుగా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించి, మంచి వైద్యం అందించాలని కోరుతున్నాను అన్నారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతో నాటి సంక్షేమ పాఠశాలలు నేడు దుర్భర స్థితికి వచ్చాయని.. దీనికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు, కల్తీలేని ఆహారం కోసం ధర్నాలు , రాస్తారోకోలు వసతి గృహాల్లో పిల్లలకు కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు లాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తినా,





విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా, పత్రికలలో, మీడియా ఎన్నిసార్లు తమ గళం వినిపిస్తున్నా.. విద్యాశాఖ మంత్రి లేని మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లేదని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా... కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నా... చర్యలు మాత్రం లేవు అన్నారు. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు విప్పి చూడకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుంది కాబట్టి ఇప్పటికైనా కళ్లు తెరిచి పిల్లల భవిషత్తు కోసం ఆలోచించండని హితవు పలికారు.

# ఇన్సూరెన్స్ పాలసీ మాత్రమే మనం లేని లోటును తీరుస్తుంది

## ప్రముఖ ఇన్సూరెన్స్ ఏజెంట్ రాపోలు లింగస్వామి



**అబ్దుల్లాపూర్ మెట్టు జులై 16 (ప్రజా జ్యోతి)** ఏదైనా ఊహించని సంఘటన జరిగినప్పుడు ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక స్తోమతకు తగ్గట్టుగా తప్పనిసరిగా ఒక ఇన్సూరెన్స్ పాలసీ ని తీసుకోవాలని ప్రముఖ ఇన్సూరెన్స్ ఏజెంట్ (ఐ ఆర్ డి ఏ) గుర్తింపు పొందిన రాపోలు లింగస్వామి సూచించారు. బుధవారం ఆయన నివాసం లో మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఒక వ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తారో రారో తెలియనటువంటి పరిస్థితులు ఉన్నాయని, ఎక్కడ ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతామో తెలియని పరిస్థితి నెలకొందని, ఏదైనా జరగరాని ఘటన జరిగినప్పుడు కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడుతుంది కాబట్టి వారికి ఒక ఇన్సూరెన్స్ పాలసీ ఉన్నట్లయితే వారి కుటుంబానికి నేనున్నానంటూ కొండంత భరోసాను కల్పిస్తుం దన్నారు. విద్యా, వైద్య, పిల్లల వివాహాలు, అప్పులు తదితర అవసరాలకు బీమా నుండి వచ్చే డబ్బులు వాడుకుంటూ ఆర్థికంగా కుటుంబం ఛతికిల పడకుండా ఉంటూ మనం లేని లోటును ఒక పాలసీ మాత్రమే తీరుస్తుంద న్నారు.ఏదైనా ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చేరితే ఆస్తులు అమ్మి చికిత్స పొందాల్సిన అవసరం వస్తుందని, అదే పాలసీ ఉన్నట్లయితే దర్జాగా పాలసీ తో చికిత్స పొందవచ్చు కాబట్టి ప్రస్తుత తరుణం లో ప్రతి ఒక్కరూ కూడా కనీసం ఏదో ఒక పాలసీని తప్పనిసరిగా తీసుకోవాలని, లైఫ్, ఆరోగ్య, ప్రమాద బీమాలకై మరింత సమాచారం కోసం కింది 7095999737,9908103501నెంబర్ లకు సంప్రదించాలని ఓ ప్రకటన లో కోరారు.

# చిలకలగూడ కట్ట మైసమ్మ జాతరకు పూర్తి ఏర్పాట్లు



**తిరుమలగిరి జులై 16 (ప్రజా జ్యోతి)** చారిత్రాత్మక చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయంతో పాటు సికింద్రాబాద్ పరిధిలో ఆది,సోమ వారాల్లో జరిగే బోనాల వేడుకలు వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు జరుపుతున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు.చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయాన్ని ఎమ్మెల్యే బుధవారం సందర్శించి,బోనాలు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు బోనాల జాతర ఏర్పాట్లలో అధికారులు అలసత్వం వహించరాదని,భక్తులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.జిహెచ్ఎంసి ద్వారా రోడ్డు మరమ్మత్తులు,పరిశుభ్రతను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అదనపు సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించాలని ప్రత్యేకంగా 30సిసి కెమెరాలను ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. 3రోజుల పాటు మంచినీటి సరఫరా చేపట్టాలని జలమండలి అధికారులకు సూచించారు

.జాతర జరిగే చిలకలగూడ ప్రాంతంలో ప్రత్యేకంగా మంచినీటి ప్యాకెట్లను అందించాలని సూచించారు.పండుగల రోజుల్లో విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని,ప్రత్యేకంగా మొబైల్ ట్రాన్స్ఫార్మర్ తో పాటు జనరేటర్లను సమకూర్చు కోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారుఎ .చిలకలగూడ మునిసిపల్ మైదానాన్ని పార్కింగ్ కు వినియోగించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .పండుగను ప్రజలు శాంతియుతంగా నిర్వహిoచుకుంటారని అధికార యంత్రాంగం నిర్వాహకులకు సహకరించాలని కోరారు.కట్ట మైసమ్మ ఆలయం వద్ద క్యూలైన్ లలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, సమీపంలోనే ఓ వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు.చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం హక్కుదారులకు చెల్లించే గౌరవ బృతి పెంచాలని హక్కుదారులు విజ్ఞప్తి చేశారు.వారికి10వేల చోప్పున చెల్లించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆలయ ఛైర్మన్ గుంటి కృష్ణ,కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్,జి హెచ్ ఎం సి డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు,చిలకలగూడ ఇన్ స్పెక్టర్ అనుదీప్,ట్రాన్స్ కో,జలమండలి,బల్దియా,ట్రాఫిక్ అధికారులు కౌశిక్,కుశాల్,శ్రీకాంత్,వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్,బిఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్,అధికారులు,నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలి

### ఎంపీడీవో రాధా రాణి

### పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాధా రాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. గ్రామాల్లో కొందరు లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ వరకు ఇందిరమ్మ ఇండ్లు నినిర్మించారని వాటికి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు చెల్లించేలా చర్యలు



తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం ఏఏ దశలో ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పట్ల దృష్టి సారించాలని మరింత మెరుగైన పారిశుద్ధ్య పనుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశానికి ముందు చౌదర్పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలను ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీవో లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంలో నేడు అంతరాయం



**శామీర్ పేట్, జూలై 16,(ప్రజాజ్యోతి)** విద్యుత్ వినియోగంలో నేడు అంతరాయం ఉంటుందని శామీర్ పేట్ ఏఈ జె. రాఘవేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి శామీర్ పేట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్ స్నేహ ఫామ్స్ మరమ్మతుల కారణంగా ఉద్దెమర్రి, లింగాపూర్ తాండ, స్నేహ పౌల్ట్రీ ఫార్మ్స్, పప్పుల మిల్లు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు, 11 కెవి ఉషార్ పల్లి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉషారు పల్లి గ్రామము, బండకాడిపల్లి ప్రాంతము మరియు వ్యవసాయ క్షేత్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.ఈ మేరకు స్థానిక ప్రజలు సహకరించాలని ఏ ఈ కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిల్మ్ మీడియా కోర్సులపై అవగాహన





**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):**చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్పేస్ అకాడమీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్మాణం ఫిల్మ్ మీడియా ఎంటర్టైన్మెంట్ రంగాలలో ఉన్న వృత్తి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య, ప్రసాద్ పాల్గొని నిర్మాణ రంగంలో నైపుణ్యాల ఆవశ్యకతను వివరించారు. స్పేస్ అకాడమీ నుంచి శాస్త్రి, స్వప్న పాల్గొని ఫిలిం మీడియా కోర్సుల ప్రాముఖ్యతను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఫిలిం, మీడియా కోర్సులు చదవాలనుకునే విద్యార్థులకు ఈ రంగంలో ఉన్న వివిధ అవకాశాలు, కోర్సుల గురించి అవగాహన కల్పించాలి. ఈ రంగంలో నైపుణ్యాలు, వృత్తిపరమైన అవకాశాలు, మరియు కోర్సుల ఎంపికపై సమాచారం అందించారు.అందుబాటులో ఉన్న మూడు నెలల ప్రయోగిక కోర్సుల వివరాలను తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విద్యార్థుల కోసం రెండు సంస్థల ప్రయత్నాలను అభినందిస్తూ ఇతర కోర్సులు విద్యార్థులకు సృజనాత్మకత వృత్తిపరమైన ప్రత్యామ్నాయలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కవిత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రమేష్ బాబు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు





**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వారి నివాసంలో చేవెళ్ల బిఆర్ఎస్ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని సమస్యల గురించి వివరించారు. చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేటీఆర్ సూచించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు పనిచేయాలని గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నెరవేర్చని హామీలను ప్రజలకు వివరించాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చటారి దశరథ్, ఉపసర్పంచ్ భాస్కర్, హరిత సేన నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవికుమార్, మైనార్టీ యువ నాయకుడు ఎండి ఆసిఫ్, రాహుల్ విజయ్ మరారీ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ..

**కమిషనర్ ఎమ్.ఎన్.ఆర్ జ్యోతి**





**శామీర్ పేట్, జూలై 16,(ప్రజాజ్యోతి)**మొక్కలతోనే మానవాళికి మనుగడ ఉంటుందని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. బుధవారం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తూముకుంట పురపాలక సంఘం శామీర్ పేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ( జగదిరిగుట్ట) విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ,విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, శిల్ప రాథోడ్, డాక్టర్ అనిత, ధనవేని, అంతుల్, అధ్యాపకుల బృందం, విద్యార్థులు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

**ఉప్పర్ పల్లిలో అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు**





**రాజేంద్రనగర్, జూలై 16 (ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి జన చైతన్య కాలనీలో అనుమతులకు మించి నిర్మించిన 3వ అంతస్తు,4వ అంతస్తు పెంట్ హౌస్ కు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో సీజ్ చేసిన రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులకు మించి మిగతా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలకు నోటీసు ఇవ్వడం జరిగిందని నోటీసు ఇచ్చిన తర్వాత కూడా వినకుండా అలాగేనిర్మాణం చేపట్టారని అన్నారు. దానిపై చర్యలో భాగంగా ఉప్పరపల్లి జన చైతన్య కాలనీ లోని అఫ్జల్ నవాజ్ ఖాన్ అనుమతులకు మించి థర్డ్ ఫ్లోర్, ఫోర్త్ ఫ్లోర్, పెంట్ హౌస్ నిర్మించాలని గతంలో నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని ఎలాంటి వివరణ ఇవ్వకుండా నోటీసుల లెక్కచేయకుండా నిర్మించడంతో అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని చట్ట ప్రకారం బుధవారం జిహెచ్ఎంసి ఎసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఇద్దరు వెళ్లి సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలన్నింటిని భవిష్యత్తులో చర్యలు భాగంగా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనుమతులు తీసుకుంటే అనుమతులకు లోబడే నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనుమతి లేకుండా ఎవరు నిర్మాణాలు చేపట్ట వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే సీజ్ చేయడం గాని, కూల్చి వేయడం గాని జరుగుతాయి కాబట్టి, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతులు తీసుకోండి సక్రమంగా నిర్మాణం చేసుకోవాలన్నారు. అనుమతులు తీసుకొని నిబంధనల ప్రకారం రోడ్డుకు సెట్ బ్యాక్ ఫాలో అవుతూ నిర్మాణం చేపట్టాలని జిహెచ్ఎంసికి సహకరించాలని, ఇంటి యజమానులను, బిల్డర్లను కోరుతున్నామన్నారు.

# రైతుల పెండింగ్ భూ సమస్యలన్నీ పరిష్కరించాలి

**రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**తహసిల్దార్ అయ్యప్పతో కోదండ రెడ్డి భేటీ**



**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల రైతు సంక్షేమ పథకాల లబ్ధి పొందలేక రైతులు నష్టపోతున్నారని రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అయ్యప్పను కలసి ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడారు. భూ భారతి చట్టం ద్వారా ఇదివరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో అన్ని గ్రామాల్లో నుంచి భూ సమస్యల నిమిత్తమై స్వీకరించిన దరఖాస్తులతోపాటు అంతకన్నా ముందు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని అధికార యంత్రాంగం ద్వారా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ విషయమై స్పందించిన తహసిల్దార్ త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరించి రైతు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, నాయకులు కొర్ర అరవింద్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ సాగర్ పలువురు రైతులు ఉన్నారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగంటి సురేందర్**

**నాగరకుంట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్వతి విజయ్ ఎన్నిక**





**చేవెళ్ల జూలై 16(ప్రజా జ్యోతి):** గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగంటి సురేందర్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగర్ కుంట యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. గ్రామ అధ్యక్షునిగా పార్వతీ విజయ్ ని ఎన్నుకొని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నియమక పత్రాన్ని అందజేశారు. అలాగే భూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. షాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని నియమిస్తామని పార్టీలో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట జగదీష్ నాగర్ కుంట గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పచ్చని తెలంగాణే లక్ష్యంగా

# వనమహోత్సవం

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో బుధవారం రోజుఎక్సైజ్ శాఖ అటవీ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఈత మొక్కలను నాటిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ గౌడ వృత్తిని కాపాడి, ఈత మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధు సుధన్ గౌడ్ కు, అధికారులకు అభినందనలని అన్నారు.ఈత కల్లు ఆరోగ్యానికి మంచిది 3,4 సంవత్సరాలు చెట్లను కాపాడండి, ఆ తర్వాత ఈత కల్లు త్రాగేవారే చెట్లను కాపాడుతారని అన్నారు. కాశీంపూర్, మల్కాన్ గిరి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని అందరూ మొక్కలు నాటాలి.

నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల్లో ఈత మొక్కలను నాటే ప్రయత్నం చేద్దాం. వనమ హోత్సవ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అన్నారు.సరైన










సమయంలో వర్షాలు పడాలన్న, వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు నాటాలి.మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, ఎక్సైజ్, అటవీ శాఖ, సీఐ, ఏఈ, డిఈ, అధికారులు, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్,అనిల్ కుమార్ గౌడ్, షేర్ ఖాన్, సతీష్, రాజ వర్ధన్ రెడ్డి,బాలకృష్ణ, నర్సింలు, రాము నాయక్ ,శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ రావు, వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలగిరి జులై 16 (ప్రజాజ్యోతి)**

అర్హులైన పేద ప్రజలు తమకు లబ్ది చేకూర్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో బాలానగర్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలోని సనత్ నగర్ డివిజన్ కు చెందిన 12మంది లబ్ధిదారులకు షాదీముబారక్ ,కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.ఆడపడుచు పెండ్లి పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా భారంతో కూడుకుం టుందని,అలాంటి వారికి కొంత చేయూత అందించి ఆదుకోవాలనే ఆలోచనతో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా 1లక్ష116 రూపాయల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. లబ్ధిపొందిన వారు పరిసరాలలోని అర్హులైన వారు



ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది విజయ్, అజయ్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు సురేష్ గౌడ్,కరీం, అశోక్ యాదవ్,జమీర్,నర్సింహ,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి భర్త వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**దౌల్తాబాద్ జులై 16,(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయు రాలు బసవలింగమ్మ స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) భర్త కీర్తిశేషులు వెంకట్ రాములు ఐదవ వర్ధంతి సందర్భంగా పీఎం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు)లో 1,మరియు 2 వ తరగతులు అభ్యసిస్తున్న విద్యార్థులకు నోటు పుస్తకలు, అలాగే పెన్సిల్ లు ఉపాధ్యాయురాలు బసవలింగమ్మ అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు బసవలింగమ్మ నోటు పుస్తకలు పెన్సిల్స్ అందజేయడం సంతోషకరమని విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలు





అధిరోహించాలని అన్నారు. అలాగే విద్యార్థులకు సహకారం అందించినందుకు ఉపాధ్యాయులు బసవలింగమ్మ నీ కుటుంబ సభ్యులు ఆయురా రోగ్యాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు ఉషన్న, శ్రీలత, ప్రభాకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సాయిలు గౌడ్, ఉపాధ్యాయులు శానమ్మ, మొయినుద్దీన్, వెంకటేశం, మోహన్, సిఆర్పి పట్నం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన వనస్థలిపురం పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 16 (ప్రజా జ్యోతి)**




ఆత్మహత్యకు పాల్పడ బోయిన ఓ వ్యక్తిని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పోలీసులు సకాలంలో స్పందించి అతడి ప్రాణాలను కాపాడారు. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 3:30 నిమిషాల సమయంలో 100 నెంబర్ కు ఓ మహిళ కాల్ చేసి మనసురాబాద్ జడ్జెస్ కాలనీ లో తాము నివసిస్తున్నామని, తన భర్త బెడ్ రూమ్ లోకి వెళ్లి లోపల నుండి గడియ వేసుకొని గదిలోపల ఉన్న ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని వివరించింది .సమాచారం అందుకున్న మనసురాబాద్ ఏరియాలో గస్తీ తిరుగుతున్న పెట్రోలింగ్ వాహనం పోలీస్ కానిస్టేబుల్ వెంకటరమణ, హోంగార్డు గోపాల్ రెండు నిమిషాల్లో వారి నివాసానికి చేరుకొని ఆ వ్యక్తిని కాపాడడం జరిగింది.ఈ సందర్భంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన వెంకటరమణ,గోపాల్ ను అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మహత్యకు పాల్పడబోయిన వ్యక్తి భార్య మాట్లాడుతూ 100 నెంబర్ కు కాల్ చేయగానే తక్షణమే స్పందించి తన భర్త ప్రాణాలను రక్షించి ఒక కుటుంబం రోడ్డున పడకుండా కాపాడిన వనస్థలిపురం పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోనాల ఉత్సవాలకు ఆహ్వానం.

**బోనాల ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న ఆలయాల కమిటీ సభ్యులు.**



**తిరుమలగిరి జులై 16 (ప్రజా జ్యోతి)** ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని సంజీవయ్య నగర్ వికర్ సెక్షన్ జైరామ్ వ్యాయమశాల,చిన్నతోకట్టలోని వివిధ ఆలయాల కమిటీ సభ్యులు కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ను బుధవారం ఆయన నివాసంలో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బోనాలు సమర్పించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల కమిటీల సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆహ్వానం అందజేసిన వారిలో బచ్చన్ రాజు,శ్రీనివాస్,అరుణ్ యాదవ్,వరప్రసాద్,బండి శ్రీనివాస్,సాయిబాబా యాదవ్,యాదగిరి,కరణ్ సింగ్,శశిధర్ యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులతో అవగాహన కార్యక్రమం



**దౌల్తాబాద్ జులై, 16(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని దేవరపసల్వాద్ గ్రామంలోని రైతులకు ఆయిల్ పామ్ (ఎన్నెళ్ల) సాగు పై అవగాహన పెంచే ఉద్దేశంతో, దేవరపసల్వాద్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతుల స్పందన హర్షణీయంగా కనిపించింది. ఈ సమావేశంలో డాక్టర్ రంగనాయకులు ముఖ్య వక్తలుగా పాల్గొని, ఆయిల్ పామ్ సాగు యొక్క ప్రాముఖ్యత, శాస్త్రీయ పద్ధతులు మరియు దీని ద్వారా రైతులకు కలిగే ఆర్థిక లాభాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఆయిల్ పామ్ సాగు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇది రైతులకు శాశ్వత ఆదాయ వనరిగా మారగలదని ఆయన అన్నారు. ఉద్యాన శాఖ అధికారి సురేంద్రనాథ్ , జిల్లా ఉద్యాన మరియు సిరికల్పన శాఖ అధికారి సత్తార్ , ఈకోపామ్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న అనేక ప్రోత్సాహక పథకాలు, అనుదానాలు మరియు సాంకేతిక సహకారంపై రైతులకు వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అధికారులు రైతులను ఆయిల్ పామ్ సాగును పరిశీలించి, శాస్త్రీయ పద్ధతులను అవలంబించి సాగు చేయాలని సూచించారు. ఈ విధంగా ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశముందని తెలిపారు.

## నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన స్థలాన్ని పరిశీలించిన డీసీపీ సునీత రెడ్డి



**యాచారం, జులై 16 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసమై పోలీసు అధికారులు సన్నాహాలు చేపడుతున్నారు.ప్రస్తుతం మేడిపల్లిలో కొనసాగుతున్న హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ను కుర్మిద్దలో ఏర్పాటు చేసేలా ఈ కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం డిసిపి సునీత రెడ్డి, ఏసీపి కేపీవి రాజు ప్రతిపాదిత నూతన పోలీస్ స్టేషన్ కోసం కుర్మిద్దలోని 311 సర్వే నెంబర్లో స్థలాన్ని పరిశీలించారు. కురుమిద్దలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు పోలీస్ స్టేషన్ సేవలు మరింత అందుబాటులోకి తెచ్చేందుకే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పలువురు పోలీసులు డిసిపి వెంటనున్నారు.

# తాండూర్‌లో గంజాయి చాక్లెట్లు లభ్యం

### నిందితుడిని అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు

### వివరాలు వెల్లడించిన తాండూర్ డీఎస్పి బాలకృష్ణ రెడ్డి



**తాండూర్ జులై 16ప్రజా జ్యోతి:-** తాండూర్ పట్టణంలో 45 గంజాయి చాక్లెట్లు లభించినట్లు తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి ఒక్కప్రకటలో వెల్లడించారు. బుధవారం రోజు నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సాజిద్, పోలీస్ సిబ్బంది కలిసి తాండూరు పట్టణంలోని గొల్ల చెరువు ప్రాంతంలో అనుమాస్పందంగ కనిపించిన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఔరైయా జిల్లా, మున్సిపూర్ గ్రామం ఫతేపూర్ బైని ప్రాంతానికి చెందిన వ్యక్తి దినేష్ నాయక్ తండ్రి సూరజ్ పాల్ సింగ్ వయసు 19 సంవత్సరాల వ్యక్తిని తాండూరు పట్టణ పోలీసులు అదుపులో తీసుకొన్నారు. తదుపరి అట్టి వ్యక్తిని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు డిఎస్పి వెల్లడించారు.అట్టి వ్యక్తి వద్ద ప్రభుత్వ నిషేధిత గంజాయి చాక్లెట్లు 45 ఉన్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తి వద్ద లభించిన 45చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి చెప్పారు . ఇట్టి గంజాయి మత్తు పదార్థం కలిసిన చాక్లెట్లను నేరస్థుడు తన స్వగ్రామంలో కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలలో విక్రయించడం కోసం తీసుకొచ్చినట్లు విచారణలో తెలిసిందన్నారు. ఇట్టి నిందితుని పైన ఎన్ డి పి ఎస్ చట్ట



ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమానితులు ఎలాంటి తినుబండారాలు చాక్లెట్లు కానీ ఇస్తే తీసుకోకూ డదని సూచించారు. పోలీస్ శాఖ ద్వారా మరి మరి హెచ్చరిస్తున్న విశాలపై తల్లిదండ్రులు పిల్లలకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. డబ్బు సంపాదించాలని అడ్డదారికి పోతే అడ్డంగా దొరికిపోతారని హెచ్చరించారు.

# ఇంద్రానగర్ కాలనీలో ఆదివారం రోజు బోనాల పండుగ

**బషీరాబాద్ జులై 16 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రం ఇందిరానగర్ కాలనీ (కోళ్ల ఫారం) మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ వారు, కాలనీవాసులు, సిద్ధమైనారు. అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ఈ పండుగను ప్రతి సంవత్సరము లాగా ఘనంగా జరుపుతారు. అమ్మవారికి తయారుచేసిన బోనాల కుండలను చిన్నవేపరెమ్మలతో,పసుపు,



కుంకుమ, ఉదుబత్తిలు, తెల్ల ముగ్గులుతో, అలంకరించి ,వండిన నైవేద్యాన్ని అందులో ఉంచి మూతపై ఒక దీపం సమర్పిస్తారు. అమ్మవారికి పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకుంటారు,

ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు, కాలనీవాసులు అందరూ పాల్గొని ఈ బోనాల పండుగను జయప్రదం చేయాలని కమిటీ వారు కోరుచున్నారు.

# తమ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న కాంగ్రెస్ నేత

### స్పీకర్ చర్యలు తీసుకుని ఆగడాలను అడ్డుకోవాలి

### రైతు ఎండి ఖలీల్



**వికారాబాద్ ప్రతినిధి, జులై16(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నేత రఘువీరారెడ్డి తమ పై దౌర్జన్యానికి దిగుతున్నారని, తమ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తరలింపు చర్యలకు పాల్పడుతు న్నారని రైతు ఖలీల్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధ వారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఫుడ్ విల్లా లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు ఎం.డి ఖలీల్ మాట్లాడుతూ...తన స్వగ్రామం వికారాబాద్ మండలం సర్పంపల్లి గ్రామం అని,తాను ధారూర్ మండలంలోని అంతారం గ్రామంలో భూమి కొనుగోలు చేశామని అన్నారు. అంతారం గ్రామంలో 29,30,31,33 సర్వే నంబర్ లో 23 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశామని అన్నారు.అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువీరారెడ్డి తమ పొలంలో అక్రమంగా జేసీబీలు పెట్టి తవ్వి రోడ్ల కోసం మట్టి తరలింపు చేస్తున్నారని ఆరోపించారు.అతని పై ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన,కలెక్టర్ కు విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికార పార్టీలో ఉండి ఎం చేసిన నడుస్తుందా అని నిలదీశారు. తమ భూమి జోలికి రాకుండా అధికార పార్టీ నేత ఆగడాలను అడ్డుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు.